# ప్రసన్న ధర్మము

(పద్యకావ్యము)

**గెడ్డాపు సత్యం**
విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు,
శ్రీకాకుళం

**ఎమెస్కో**

## విషయసూచిక


| | | |
|---|---|---|
| **ముందుమాట** | | 7 |
| **తేజస్వినావధీతమస్తు!** | ఆచార్య బేతవోలు రామబ్రహ్మం | 9 |
| **అసావాదిత్యో బ్రహ్మ** | డా॥ తిప్పాభట్ల రామకృష్ణమూర్తి | 12 |
| **సారపుధర్మము–విమలసత్యము** | డా॥ శ్రీనివాస రామానుజమ్ | 20 |
| **ప్రసన్న ధర్మము (కావ్యము)** | | 23 |

# ప్రసన్న ధర్మము

చ. అలయక యాత్మ ధర్మ నిరతాత్మల వర్తిలు వారలం గరం
బులను స్పృశించి, జాడ్య పరిముక్తులు నూతన చేతనా సమే
తులుగ నొనర్ప, భాస్కరుడు తూర్పునఁ దోచె, తమఃప్రభావమున్
తొలగగఁ జేయుచున్, బుడమి తొయ్యలి క్రొత్త మెఋంగు లీనగన్ 1

కం. హిమ పాతంబున జడ భా
వముఁ దాల్చి ముడుంగు ప్రకృతి వరవర్ణిని, సం
భ్రమ వివశ యగుచు, సృష్టి
క్రమ సుముఖత దాల్చె తరణి కరములు దాకన్ 2

కం. కరకరఁ బొడిచిన దినకరు
కరములలోఁ జిక్కి, మెదలగా లేక, నిశా
కరుని కరంబులు లోబడె,
కరదానము గాగ నాత్మకర తేజంబుల్ 3

తే.గీ. లోక బాంధవుడగు రవి రాక దెలిసి,
పట్టరాని యుత్సాహంబు పైకొనంగఁ
జాటి చెప్పఁ, గాకము లిండ్ల, సవిధ భూము
లందు కోలాహలంబుగా నరవఁజొచ్చె 4

కం. పరభృత మొక్కటి, శ్రావ్య మ
గు రుతిఁ, జెవుల ద్రుప్పు డుల్ల, "కూకూ" యని కూ
సె, రసిక హృదయంబులలో
నరుసము రూపొంద నుజ్జ్వలాఖ్య రసముగన్ 5

క. అది యొక పవిత్ర పూజా
సదనము కడు నిష్ఠతోడ సావిత్రీ దే
వి దయనుఁ గోరి గతించిన
పదునెనిమిది యేండ్లు మద్రపతి సేవించెన్ 6

తే.గీ. అశ్వపతి నామధేయుడా యవని ధవుడు;
సంతతినిఁ గోరి, గాయత్రి మంత్రమునకు
మూలభూత స్వరూపయై పూజలంది,
యజుని సభనుండు సావిత్రి నాశ్రయించె 7

క. పదునెనిమిదేండ్లు నిండిన
సుదినంబది, ధ్యానముద్రఁ జొక్కిన స్థితిలో,
సదయ యయి తోచె నాతని
మదిలో సావిత్రి, సౌమ్య మధురాకృతియై 8

తే.గీ. గాయత్రీ మంత్రము పా
రాయణ గావించుఁ బవలు రాత్రియు నియమ
స్థేయుండై భూనాయకు,
డా యతులిత మంత్రరాజ మాకర్షింపన్ 9

తే.గీ. మంత్రములకెల్ల మూలమౌ మంత్రమగుట,
నెల్ల జగముల సృష్టికి హేతువైన
సవితృ శక్తి నొసంగి రక్షణము సేయు
కతన, సావిత్రి యను నాఖ్య గలుగు మనువు 10

ఆ.వె. యోగమూర్తి యగుచు నుల్లసిల్లి, తదీయ
చిత్తసీమఁ దోచె చిద్విలాస,
భారతీ వయస్య, పరమేష్ఠిని సదస్య
యగుచుఁ గొలుచు నల మహానుభావ 11